సెన్సెక్స్	నిఫ్టీ
36,982	10,946
↗ 337	↗ 98

ముడి చమురు (బ్రెంట్) ↗ 61.50 డాలర్లు

బంగారం ధరలు

న్యూఢిల్లీ (రూ.లలో)	
24 క్యారెట్లు	39,278
22 క్యారెట్లు	----
వెండి (కిలో)	49,187

విదేశీ మారకం

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
అమెరికా డాలర్	68.80	74.30
యూరో	75.80	82.30
బహ్రెయిన్ దినార్	180.50	194.50
కువైట్ దినార్	227.50	239.50
సౌదీ రియాల్	18.00	19.80
యూఏఈ దిర్హామ్	18.40	20.10

అమ్మకానికి ఐవీఆర్‌సీఎల్

హైదరాబాద్, సెప్టెంబర్ 6: హైదరాబాద్ కేంద్రస్థానంగా మౌలిక సదుపాయాలు అందిస్తున్న ఐవీఆర్‌సీఎల్ అమ్మకానికి వచ్చింది. ఈ కంపెనీని కొనుగోలు చేయాలనుకునే సంస్థలు బిడ్డింగ్ దాఖలు చేసుకోవచ్చునని లిక్విడేటర్ సూచించింది. రిజర్వు ధరను రూ.1,654.47 కోట్లుగా నిర్ణయించింది. వచ్చే నెల 4న ఎలక్ట్రానిక్ పద్ధతిన కంపెనీని వేలం వేయనున్నట్లు, ఆసక్తి కలిగివున్న బిడ్డర్లు దీంట్లో పాల్గొనవచ్చునని పేర్కొంది. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్(ఎన్‌సీఎల్‌టీ) హైదరాబాద్ బెంచ్ జారీ చేసిన ఆర్డర్ ప్రకారం వచ్చే నెలలో వేలం వేయనున్నారు.

దిగొస్తున్న పసిడి

రూ.372 తగ్గిన తులం ధర • రూ.50 వేల దిగువకు వెండి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6:

ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ, దేశీయ మార్కెట్లో డిమాండ్ పడిపోవడం, రూపాయి మరింత బలపడటంతో అతి విలువైన లోహాల ధరల దూకుడుకు బ్రేక్ పడింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర శుక్రవారం ఒకేరోజు రూ.372 తగ్గి రూ.39,278కి పరిమితమైనట్లు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ వెల్లడించింది. బంగారంతోపాటు వెండి ఏకంగా రూ.1,273 తగ్గి రూ.49,187కి పడిపోయింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారులు కొనుగోళ్లకు మొగ్గుచూపకపోవడంతో కిలో వెండి ధర రూ.50 వేల దిగువకు పడిపోయిందని బులియన్ ట్రేడర్ వెల్లడించారు. గరిష్ఠ స్థాయికి చేరుకున్న బంగారాన్ని కొనుగోలు చేయడానికి స్థానికులు, వర్తకులు పెద్దగా ఆసక్తి చూపకపోవడం, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 21 పైసలు లాభపడటం ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకులు తపన్ పటేల్ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 1,510 డాలర్లకు పడిపోగా, వెండి 18.30 డాలర్ల వద్ద ముగిసింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ కోలుకుంటున్నట్లు నివేదిక విడుదల కావడంతో పెట్టుబడిదారులు తమ ఇన్వెస్ట్‌మెంట్లను అతి విలువైన లోహాల నుంచి ఇతర వైపు మళ్లించడంతో ధరలు దిగొస్తున్నాయని పటేల్ వెల్లడించారు.

గ్రాము పసిడి బాండ్ ధర రూ.3,890

మరోసారి పసిడి బాండ్లను జారీ చేసింది రిజర్వు బ్యాంక్. ఈ నెల 9న ప్రారంభమవనున్న ఈ పసిడి బాండ్ గ్రాము ధరను రూ.3,890గా నిర్ణయించింది. 2019-20 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రకటించిన సావరిన్ గోల్డ్ బాండ్ స్కీం ఈ నెల 9న ప్రారంభమై 13న ముగియనున్నదని తెలిపింది. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించే ఉద్దేశంలో భాగంగా ఆన్‌లైన్లో దరఖాస్తు, చెల్లింపులు జరిపేవారికి ప్రతి గ్రాముపై రూ.50 రాయితీ ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వం. ఇలాంటి పెట్టుబడిదారులకు గోల్డ్ బాండ్ రూ.3,840కి లభించనున్నదని పేర్కొంది. భారత్‌లో పసిడి వినిమయాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో నరేంద్ర మోదీ సర్కార్ నవంబర్ 2015లో ఈ సావరిన్ గోల్డ్ బాండ్ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద ఏడాదిపాటు కనీసంగా ఒక్క గ్రాము, గరిష్ఠంగా 500 గ్రాముల వరకు కొనుగోలు చేయవచ్చును.

గోయల్‌ను ప్రశ్నించిన ఈడీ

ముంబై, సెప్టెంబర్ 6: విదేశీ మారక చట్టం ఉల్లంఘన కేసులో మూతపడిన విమానయాన సంస్థ జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేష్ గోయల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ప్రశ్నించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. నరేష్ గోయల్‌కు వ్యతిరేకంగా గతేడాది ఆయన ఇళ్లు, కార్యాలయాలపై దాడులు చేసిన ఏడాది తర్వాత తొలిసారిగా ఈడీ శుక్రవారం ప్రశ్నించింది. ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్(ఫెమా) చట్టం ప్రకారం ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసినట్లు ఈడీ జోనల్ అధికారి ఒకరు మీడియాకు తెలిపారు. గోయల్‌కు ముంబైలో ఉన్న నివాసం, ఆయనకు సంబంధించిన ఇతర కంపెనీలు, డైరెక్టర్ల కార్యాలయాలపై గతేడాది ఆగస్టులో ఈడీ దాడులు చేసిన విషయం తెలిసిందే. గోయల్ నాయకత్వంలో 19 కంపెనీలు నడుస్తుండగా, వీటిలో విదేశాల్లో రిజిస్టర్ అయిన ఐదు సంస్థలు కూడా ఉన్నాయి. కంపెనీకి సంబంధించిన నిర్వహణ ఖర్చులు, సీలింగ్, డిస్ట్రిబ్యూషన్లలో అవకతవకలు జరిగినట్లు ఈడీ గుర్తించింది. దీనిపై పూర్తి వివరాలు తెలుసుకునే ఉద్దేశంలో భాగంగా శుక్రవారం నరేష్ గోయల్‌ను ముంబైలో ప్రశ్నించినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. సంస్థ చేసిన ఖర్చు కంటే అధికంగా చేసి చూపించారని, విమానాల లీజుకు సంబంధించి లావాదేవీల్లో కూడా లోసుగులు ఉన్నట్లు గుర్తించింది. దీంతో గోయల్, ఆయన భార్యను విదేశాలకు వెల్లకుండా అడ్డుకున్నారు. 1992లో గోయల్ ఏర్పాటు చేసిన తాలి విండ్స్ కంపెనీ గుండా అక్రమాలు జరిగినట్లు ఈడీ అనుమానిస్తున్నది. ఈ తాలి విండ్స్ కంపెనీలో అతిపెద్ద పెట్టుబడిదారైన హస్ముఖ్ దీప్‌చంద్ గార్డికి సంబంధించిన ఇళ్లు, కార్యాలయాలపై ఇటీవల ఈడీ సోదాలు చేసింది.

మాకు న్యాయం చేయండి

ఆంధ్రాబ్యాంకు యాజమాన్యాన్ని కోరిన తెలంగాణ ఉద్యోగుల సంఘం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రభుత్వరంగ బ్యాంకైన ఆంధ్రాబ్యాంకును యూనియన్ బ్యాంకులో విలీనమవనుండటంతో తెలంగాణ ఉద్యోగులకు జరిగే నష్టాన్ని నివారించాలని, వీరికి సరైన న్యాయం చేయాలని ఆంధ్రాబ్యాంకు తెలంగాణ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ బక్కయ్య కోరారు. ఈ మేరకు చిన్న తరగతి ఉద్యోగులు, స్వీపర్లు, సబ్- స్టాఫ్, క్లర్క్‌లను విలీనమవనున్న బ్యాంకులో నియమించాలని ఆయన సూచించారు. అలాగే తెలంగాణలో ఉన్న ఆంధ్రాబ్యాంకు, యూనియన్ బ్యాంకుల అన్ని శాఖలను మూసివేయకుండా అలాగే కొనసాగించాలన్నారు. తెలంగాణ ఉద్యోగుల బదిలీలు, ప్రమోషన్లు, ప్యానల్ అడ్వకేట్ల, చార్టడ్ అకౌంటెంట్ల నియామకం, తాత్కాలిక ఉద్యోగుల నియామకాల్లో తెలంగాణ వారికి ప్రాధాన్యత ఇచ్చి న్యాయం చేయాలన్నారు. హైదరాబాద్‌లో ఉన్న ఆంధ్రాబ్యాంకు కేంద్ర కార్యాలయాన్ని అలాగే కొనసాగించాలని, బ్యాంకు సిబ్బంది నియామక బోర్డులలో తెలంగాణ వారిని నియమించాలన్నారు. అలాగే బ్యాంకు ఉద్యోగుల వేతన సవరణ ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎగిసిన మార్కెట్లు

337 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్

- వెలుగులోకి ఆర్థిక, ఐటీ, వాహన షేర్లు
- 98 పాయింట్లు ఎగబాకిన నిఫ్టీ

ముంబై, సెప్టెంబర్ 6:

గడిచిన కొన్ని రోజులుగా తీవ్ర ఆటుపోటులకు గురవుతున్న దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి కోలుకున్నాయి. మందగమనంలో కొనసాగుతున్న దేశీయ ఆటోమొబైల్ రంగాన్ని ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన, అమెరికా-చైనా దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధంపై వచ్చే నెలలో మరోమారు చర్చలు జరుగనుండటంతో మార్కెట్లలో జోష్ పెంచింది. ప్రారంభం నుంచి లాభాల బాట పట్టిన సూచీలు ఏ దశలోనూ వెనక్కి తిరిగి చూసుకోలేదు. వారాంతం ట్రేడింగ్ ముగిసే సరికి 30 షేర్ల ఇండెక్స్ సూచీ బీఎస్ఈ సెన్సెక్స్ 337.35 పాయింట్లు(0.92 శాతం) లాభపడి 36,981.77 వద్దకు చేరుకోగా, జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 98.30 పాయింట్లు అందుకొని 10,946.20 వద్ద ముగిసింది. శుక్రవారం లాభపడినప్పటికీ మొత్తం మీద ఈ వారంలో నష్టాలను మూటగట్టుకోవాల్సి వచ్చింది. కేవలం నాలుగు రోజుల పాటు జరిగిన ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 351.02 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ 77.05 పాయింట్లు కోల్పోయింది. జీఎస్టీ రేటు తగ్గింపు విషయం జీఎస్టీ కౌన్సిల్ తీసుకుంటుందని, మిగతా అన్ని రకాలుగా ఆదుకుంటామని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రకటన మార్కెట్లలో ఉత్తేజాన్ని నింపిందని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. మరోవైపు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకున్నప్పటికీ ర్యాలీ కొనసాగడం విశేషమన్నారు. రంగాలవారీగా చూస్తే ఆటో, ఇంధనం, మెటల్, యుటిలిటీ, ఇంధనం, బ్యాంకెక్స్, కన్జ్యూమర్ డ్యూరబుల్, ఆర్థిక రంగ షేర్లు లాభాల్లో కదలాడాయి. ఇదే సమయంలో రియల్టీ, ఎఫ్ఎంసీజీ రంగ షేర్లు మాత్రం నష్టాలపాలయ్యాయి.

వీటితోపాటు మారుతి, యాక్సిస్ బ్యాంక్, టాటా స్టీల్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఆటో, టాటా మోటర్స్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, కొటక్ బ్యాంక్, హీరో మోటోకార్ప్, ఓఎన్‌జీసీ, పవర్‌గ్రిడ్, రిలయన్స్ ఇండస్ట్రీస్‌ల షేర్లు రెండు శాతానికి పైగా బలపడ్డాయి. వేదాంతా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎల్ అండ్ టీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్బీఐల షేర్లు మదుపరులను ఆకట్టుకున్నాయి. కానీ, యెస్ బ్యాంక్ 2.42 శాతం తగ్గి టాప్ లూజర్‌గా నిలిచింది. సన్‌ఫార్మా, హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్, హెచ్‌యూఎల్, ఐటీసీ, హెచ్‌డీఎఫ్‌సీల షేర్లు మాత్రం తగ్గుముఖం పట్టాయి.

వాహన షేర్లకు డిమాండ్..

సంక్షోభంలో కూరుకుపోయిన వాహన రంగ సంస్థలను ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వ ప్రకటన ఈ రంగ షేర్లకు ఆక్సిజన్‌లా పనిచేసింది. మార్కెట్లో ఈ రంగ షేర్లు ఏకంగా నాలుగు శాతానికి పైగా లాభపడ్డాయి. వీటిలో ఐచర్ మోటర్స్ 4.26 శాతం లాభపడగా, మారుతి సుజుకీ 3.61 శాతం, బజాజ్ ఆటో 2.90 శాతం, టీవీఎస్ మోటర్ 2.79 శాతం, టాటా మోటర్స్ 2.58 శాతం, మహీంద్రా అండ్ మహీంద్రా 2.34 శాతం, హీరో మోటోకార్ప్ 2.14 శాతం లాభపడ్డాయి. వీటితోపాటు ఈ రంగానికి అనుబంధంగా ఉన్న ఎంఆర్ఎఫ్ 1.60 శాతం, బోష్ 1.63 శాతం, అశోక్ లేలాండ్ 1.27 శాతం, మదర్‌సన్ స్యూమి సిస్టమ్ 1.23 శాతం పెరిగాయి.

భారీగా లాభపడ్డ టెక్ మహీంద్రా

దేశంలో నాలుగో అతిపెద్ద ఐటీ సంస్థ టెక్ మహీంద్రా షేరు భారీగా లాభపడింది. అమెరికాకు చెందిన ఏటీఅండ్‌టీ సంస్థతో కొన్నేండ్లపాటు ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ప్రకటించడంతో ఒక దశలో నాలుగు శాతానికి పైగా లాభపడిన షేరు చివరకు 3.77 శాతం లాభంతో రూ.721.55 వద్ద ముగిసింది.

ఫారెక్స్ రిజర్వుల్లో క్షీణత

గత కొంతకాలంగా రికార్డు స్థాయిలో కదలాడిన విదేశీ మారకం నిల్వలు కరిగిపోతున్నాయి. ఆగస్టు 30తో ముగిసిన వారంలో ఫారెక్స్ రిజర్వులు 446 మిలియన్ డాలర్లు తగ్గి 428.604 బిలియన్ డాలర్లకు పడిపోయినట్లు రిజర్వు బ్యాంక్ తాజాగా వెల్లడించింది. అంతక్రితం వారంలోనూ 1.45 బిలియన్ డాలర్లు తగ్గి 429.050 డాలర్లకు పరిమితమయ్యాయి. గత నెలలో రికార్డు స్థాయి 430.572 బిలియన్ డాలర్లకు చేరుకున్న విదేశీ మారకం నిల్వలు ఆ తర్వాత తిరోగమన బాటపట్టాయి. గతవారాంతానికి విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ 1.124 బిలియన్ డాలర్లు తగ్గి 396 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. అలాగే పసిడి రిజర్వులు మాత్రం 682 మిలియన్ డాలర్లు ఎగబాకి 27.55 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్లు ఆర్బీఐ వెల్లడించింది.

మూడోరోజు పెరిగిన రూపాయి

రూపాయి మరింత బలపడింది. అమెరికా-చైనా దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం తీవ్రత తగ్గుముఖం పడుతుండటంతో వరుసగా మూడో రోజు డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 12 పైసలు అందుకొని 71.72కి చేరుకున్నది. గడిచిన మూడు ట్రేడింగ్ సెషన్లలో కరెన్సీ విలువ 67 పైసలు బలపడినట్లు అయింది. 71.87 వద్ద ప్రారంభమైన కరెన్సీ విలువ చివరకు 71.72 వద్ద ముగిసింది. మొత్తంమీద ఈ వారంలో కరెన్సీ 30 పైసలు నష్టపోయింది. వచ్చేవారంలో మారకం విలువ 71.40 నుంచి 72.25 మధ్యస్థాయిలో కదలాడవచ్చని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు.

ఎయిర్ ఇండియాకు ఊరట

హైదరాబాద్, రాయిపూర్ విమానాశ్రయంలో ఇంధన సరఫరా పునరుద్ధరణ

ముంబై, సెప్టెంబర్ 6: ప్రభుత్వరంగ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాకు ఊరట లభించింది. బకాయిలు చెల్లించకపోవడంతో హైదరాబాద్, రాయిపూర్ విమానాశ్రయాల్లో ఇంధన సరఫరాను నిలిపివేసిన చమురు మార్కెటింగ్ కంపెనీలు మళ్లీ పునరుద్ధరించాయి. ప్రభుత్వరంగ ఇంధన విక్రయం ఇండియన్ ఆయిల్ కంపెనీకి భారీగా బకాయి పడటంతో ఈ రెండు విమానాశ్రయాలతోపాటు పుణె, వైజాగ్, పాట్నా, రాంచీ విమానాశ్రయాల్లో ఇంధన సరఫరాను నిలిపివేసింది. ఈ రెండు విమానాశ్రయాల్లో ఇంధన సరఫరా కొనసాగనుండగా, మిగతా ఆరు ఎయిర్‌పోర్ట్‌లలో నిషేధం కొనసాగుతున్నదని ఎయిర్ ఇండియా వర్గాలు వెల్లడించాయి. నిధులు లేక సతమతమవుతున్న ఎయిర్ ఇండియా ప్రతి రోజు ఇంధనం కోసం రూ.18 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. కానీ 90 రోజుల పాటు ఇంధన విక్రయ సంస్థలు ఎయిర్ ఇండియాకు గడువు ఇచ్చినప్పటికీ ఎలాంటి చెల్లింపులు జరుపకపోవడంతో నిషేధం విధించాయి. మార్చి నాటికి రూ.4,600 కోట్లుగా ఉన్న కంపెనీ ఇంధన బకాయిలు..జూలై చివరి నాటికి రూ.4,300 కోట్లకు తగ్గాయి.

సింగరేణి బొగ్గు రవాణాకు సహకరిస్తాం

కొత్త రైలుమార్గాలపై రైల్వే జీఎం గజానన్‌మాల్యా సమీక్ష

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సింగరేణి బొగ్గు రవాణాకు సహకరిస్తామని దక్షిణ మధ్య రైల్వే జీఎం గజానన్‌మాల్యా తెలిపారు. శుక్రవారం మణుగూరు, కొత్తగూడెం సింగరేణి ప్రాంతాలను ఆయన సందర్శించారు. మణుగూరు సింగరేణి గనుల నుంచి భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు బొగ్గు సరఫరాకు నిర్మించే రైలుమార్గంపై అధికారులతో సమీక్షించారు. కొండాపురం కోల్ స్క్రీనింగ్ ప్లాంట్‌ను సందర్శించి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అతివేగంగా వ్యాగన్లలోకి బొగ్గు రవాణాచేస్తున్న తీరును పరిశీలించి అభినందించారు. పీకే ఓపెన్‌కాస్ట్ గనిలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తిని ఆయన పరిశీలించారు. సింగరేణి కోల్ మూవ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆల్విన్, కోల్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ ఆంటోనిరాజా, మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేశ్ బొగ్గు రవాణాకు సంబంధించిన వివరాలను తెలిపారు. సత్తుపల్లి-కొత్తగూడెం మధ్య నిర్మించే రైలుమార్గంపై చర్చించారు. నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, తద్వారా సింగరేణి బొగ్గు రవాణా పర్యావరణ హితంగా జరుగనుందని చెప్పారు. సమావేశంలో సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం సీహెచ్ నరసింహారావు, రైల్వే సీనియర్ డీఎం మనోజ్, అధికారులు నాగయ్య, ఆనంద్ భాటియా తదితరులు పాల్గొన్నారు. అనంతరం గజానన్‌మాల్యా ఆర్‌సీహెచ్‌పీ ప్రాంగణంలో మొక్కలను నాటారు.

సవాళ్లను పరిష్కరించడానికి సిద్ధం

2014 నుంచి అదుపులోనే ద్రవ్యోల్బణం: నిర్మలా సీతారామన్

కోల్‌కతా, సెప్టెంబర్ 6: తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అన్ని రంగాల సవాళ్లను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఇప్పటికే కొన్ని రంగాల సమస్యలను పరిష్కరించినట్లు, త్వరలో మిగతా రంగాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నట్లు విలేకరులతో చెప్పారు. ఒక్కోక్క రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు, ఆమోదయోగ్యమైన ఏదైన సహాయం అందించడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఆర్బీఐ కేటాయించిన రూ.1.76 లక్షల కోట్ల నిధులపై కేంద్రం ప్రస్తుతం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. మరోవైపు 2014 నుంచి ద్రవ్యోల్బణం అదుపులోనే ఉన్నదని మంత్రి స్పష్టం చేశారు.

ఎగుమతులపై కేంద్రం దృష్టి

త్వరలో కీలక చర్యలు ప్రకటించే అవకాశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6: మందగించిన ఎగుమతులకు ఊతమివ్వడానికి కేంద్ర ప్రభుత్వం త్వరలో ప్రత్యేక కార్యాచరణ ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఇప్పటికే కేంద్ర ఆర్థిక, వాణిజ్య మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు పలుమార్లు సమావేశమయ్యారని ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. ఈ ప్రతిపాదనల్లో భాగంగా ప్రత్యేక ఆర్థిక మండళ్ల యూనిట్లకు పన్ను ప్రయోజనాల కలిగింపు కాలపరిమితిని పెంచే అవకాశాలు కూడా ఉన్నాయి. 2016-17 ఆర్థిక సంవత్సరానికిగాను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నూతన సెజ్ యూనిట్లకు ఆదాయ పన్ను రాయితీ కల్పించింది. ఈ సెజ్‌లు మార్చి 31,2020 నుంచి అందుబాటులోకి రావాలని షరతు విధించింది.

క్రిమిసంహారకం.. విచ్చలవిడి వాడకం

- మోతాదుకు మించి పురుగుమందుల వినియోగం
- నాలుగేండ్లలో 2,089 మెట్రిక్ టన్నులు పెరిగిన వాడకం
- పంటను చీడపీడల నుంచి కాపాడుకోవడంపైనే రైతుల దృష్టి
- భవిష్యత్‌లో తిప్పలు తప్పవంటున్న వ్యవసాయశాస్త్రవేత్తలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో క్రిమిసంహారక మందుల వాడకం విపరీతంగా పెరిగింది. చీడపీడల నుంచి పంటలను రక్షించుకొనేందుకు రైతులు మోతాదుకు మించి పురుగు మందులను వాడుతున్నారు. తెలంగాణలో గత నాలుగేండ్లలో వీటి వినియోగం ఏకంగా 2,089 మెట్రిక్ టన్నులు పెరిగింది. 2014-15లో 2,805.71 మెట్రిక్ టన్నుల వినియోగం ఉండగా, 2017-18లో అది 4,865.74 టన్నులకు, 2018-19లో 4,894 మెట్రిక్ టన్నులకు చేరుకున్నది. 2015-16లో వాతావరణ ప్రతికూల పరిస్థితుల్లో పంటలు చాలావరకు దెబ్బతినడంతో ఆ ఏడాది 992.88 మెట్రిక్ టన్నులు మాత్రమే వినియోగించినట్టు వ్యవసాయశాఖ నివేదికలో వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం.. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, మహబూబాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో క్రిమి సంహారక రసాయనాల వినియోగం అత్యధికంగా ఉన్నది. వాస్తవానికి గత మూడేండ్లలో డిమాండ్‌కు తగినస్థాయిలో వినియోగం లేనప్పటికీ ఇంత ఎక్కువ మోతాదులో పురుగుమందుల వినియోగం పెరగడం ఆందోళనకరమేనని వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటీవలకాలంలో వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు ఎక్కువగా క్రిమి సంహారక రసాయనాలు వినియోగిస్తున్నట్టు తేలింది. పంటలకు చీడపీడలు పెరగడం ప్రధాన కారణమైతే.. అధిక దిగుబడి, తోటి రైతుల కంటే ఎక్కువగా వాడాలనే తపన కూడా మందుల వాడకం అధికంగా ఉండటానికి కారణమని వ్యవసాయశాఖ అంచనా వేసింది. కొంతమంది రైతులకు అవగాహన లేకపోవడం, డీలర్ దగ్గరకు వెళ్లి వారు ఏది చెబితే అది వాడుతున్నట్టు తేలింది. రసాయన ఎరువుల వినియోగం మనుషులు, జంతువులపై తీవ్ర ప్రభావం చూపుతుందని వ్యవసాయశాస్త్రవేత్తలు, వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఏండ్లుగా మూసపద్ధతి సాగుకు అలవాటుపడిన రైతులు మోతాదుకు మించి ఎరువులు, పురుగు మందులను వాడుతున్నారని.. అయితే వీటి వాడకం వల్ల తెగుళ్లు నశించకపోగా ఏటా కొత్తవి పుట్టుకొస్తున్నాయని శాస్త్రవేత్తలు చెపుతున్నారు. భూమిని, వాతావరణాన్ని కలుషితం చేయడంతోపాటు వ్యవసాయ ఉత్పత్తుల పైనా ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొంటున్నారు. కొన్ని సందర్భాల్లో రైతులు ప్రాణాలు కూడా కోల్పోతున్నారని తెలిపారు.

మోతాదు మించితే దుష్పలితాలే...

మోతాదుకు మించి రసాయనాలు వినియోగిస్తే అవి పంటలకు చేరవని, వృథాగా నేలపాలవుతాయని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు, పురుగుల మందులను వినియోగించాలని సూచిస్తున్నారు. ఎరువులు, మందులు వాడకం అధికమైతే భూమి సారాన్ని కోల్పోయి పంటల సాగుకు పనికిరాకుండా పోతుందని హెచ్చరిస్తున్నారు. పురుగు మందుల వినియోగాన్ని తగ్గించేలా కేంద్రప్రభుత్వం నూతనంగా రూపొందించిన డ్రాఫ్ట్‌లో మార్పులు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

tanla

తాన్లా సొల్యూషన్స్ లిమిటెడ్
CIN: L72200AP1995PLC021262
నమోదిత కార్యాలయం: తాన్లా టెక్నాలజీ సెంటర్, హై-టెక్ సిటీ రోడ్, హైదరాబాద్ - 500081.
ఫోన్: +91-40-4009 9999, ఫ్యాక్స్: +91-40-2312 2999. వెబ్‌సైట్: www.tanla.com ఇ-మెయిల్: investorhelp@tanla.com

23వ వాటాదార్ల సంవత్సరీక సాధారణ సమావేశము, బుక్ క్లోజర్ మరియు ఇ-ఓటింగ్ సమాచార ప్రకటన

ఇందుమూలంముగా తెలియజేయడమేమనగా కంపెనీ యొక్క 23వ వాటాదార్ల సంవత్సరీక సాధారణ సమావేశము (ఏజిఎం), నోవాటెల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్, నోవాటెల్ & హెచ్ఐసిసి కాంప్లెక్స్, హై-టెక్ సిటీ దగ్గర, మాదాపూర్, హైదరాబాద్ - 500 081 నందు 30 సెప్టెంబర్ 2019 సోమవారం ఉదయం 11.30 గంటలకు కంపెనీ యొక్క వ్యాపార లావాదేవీలను సమీక్షించడానికి సాధారణ సమావేశ ప్రకటన జారీ చేయడమైనది.

ఏజిఎం ప్రకటనతో కలుపుకొని సంవత్సర రిపోర్ట్ భౌతిక కాపీని 6 సెప్టెంబర్ 2019న సభ్యులందరికీ పంపడమైనది. అదే కాపీను కంపెనీ / డిపాజిటరి పార్టిసిపెంట్ల, సమాచార ప్రయోజనార్థం రిజిస్టరైన ఇ-మెయిల్ ఐడిలకు కూడా పంపడమైనది. అంతేకాక కంపెనీ యొక్క 23వ ఏజిఎం నోటీసులతో కూడిన సంవత్సర రిపోర్ట్ కూడా (కంపెనీ వెబ్‌సైట్) నందు లభ్యమగును మరియు కంపెనీ యొక్క రిజిస్టర్ ఆఫీస్ నందు అన్ని పని దినములలో (ఉ॥ 10:00 గంటల నుండి సా॥ 05:00 గంటల మధ్య) శనివారం మినహా ఆఫీస్ పనివేళలయందు తనిఖీ చేసుకోవచ్చును.

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108, కంపెనీలు (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) సవరణ రూల్స్, 2015లోని రూల్ 20తో చదవబడు మరియు సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44ను పాటిస్తూ కంపెనీ షేర్ హోల్డర్ల సదుపాయం కొరకు రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయమును కల్పించుటలో భాగముగా (ఏజిఎం యొక్క వేదిక కాకుండా ఇతర ప్రదేశం నుండి ఇ-ఓటింగ్) కార్వి కంప్యూటర్ షేర్ - ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఏర్పాటు చేసిన ఇ-ఓటింగ్ సేవలను 23వ ఏజిఎం సమయంలో వారి ఓటును వినియోగించుకొనవచ్చును. కార్వి కంప్యూటర్ షేర్ ప్రైవేట్ లిమిటెడ్ ("కార్వి") వారిని ఇ-ఓటింగ్ సదుపాయం కల్పిస్తూ కంపెనీ వారు అధీకృత ఏజెన్సీగా నియమించడమైనది.

కంపెనీలు (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) సవరణ రూల్స్, 2014లోని రూల్ 20 ప్రకారం కంపెనీవారు 23 సెప్టెంబరు 2019ను కట్ ఆఫ్ డేట్‌గా నిర్ణయించి సాధారణ సమావేశంలోనూ లేదా ఎలక్ట్రానిక్ ద్వారా ఓటు అర్హతను నిర్ణయించెదరు. డిపాజిటరీల ద్వారా నిర్వహిస్తున్న, ఎవరి పేరు అయితే సభ్యుల రిజిస్టర్‌లో నమోదైయున్నదో కట్ ఆఫ్ తేది అనగా 23 సెప్టెంబర్ 2019 నాటికి రిమోట్ ఇ-ఓటింగ్ లేదా సాధారణ సమావేశములో ఓటింగ్ సదుపాయం వినియోగించుకొనుటకు అర్హులు.

రిమోట్ ఇ-ఓటింగ్ కాలపరిమితి 27 సెప్టెంబర్ 2019 శుక్రవారం ఉదయం (9.00 గంటలకు) ప్రారంభమై 29 సెప్టెంబర్ 2019 ఆదివారం సాయంత్రం (5.00 గంటలకు ఐయస్‌టి) ముగియును. ఈ గడువు సమయంలో అర్హులైన కంపెనీ షేర్ హోల్డర్లు భౌతికంగా కలిగిన షేర్లు లేదా కార్యరూపం దాల్చినప్పటికి ఎలక్ట్రానిక్ ద్వారా వారి ఓటు వేయవచ్చును. ఆటు పిమ్మట కార్వి వారు ఇ-ఓటింగ్ మాడ్యూల్‌ను నిలిపివేయుదురు.

ఓటింగ్ సదుపాయం అనగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్ ద్వారా కాని లేదా బ్యాలెట్/పోలింగ్ పేపర్ ద్వారా కూడా ఏజిఎం వేదిక నందు లభ్యమగును. సమావేశమునకు ముందే రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన వారు సమావేశమునకు కూడా హాజరుకావచ్చును. కాని మరలా ఏజిఎం నందు ఓటు వేయకూడదు.

ఏజిఎం యొక్క ప్రకటన సంవత్సర రిపోర్టింగ్ యొక్క భాగము కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.tanla.com మరియు కార్వి యొక్క వెబ్‌సైట్: https://evoting.karvy.com మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్స్ www.bseindia.com & www.nseindia.com నందు పొందుపరచెను. 6 సెప్టెంబరు, 2019, శుక్రవారం సభ్యులకు పంపించడంతో పాటు సభ్యులకు ఇ-మెయిల్ పంపడం కూడా కంపెనీ పూర్తి చేసింది.

23వ ఏజిఎం యొక్క నోటీసు మరియు 23 సెప్టెంబర్ 2019 నాటి కట్ ఆఫ్ తేదీకి రిజిస్టరైన సభ్యులు మరియు కంపెనీ షేర్లు కలిగిన వ్యక్తులు, ఏజిఎం నోటీసు డిస్పాచ్ చేసిన కంపెనీ సభ్యులు కార్వి వెబ్ సైట్ మరియు కంపెనీ వెబ్‌సైట్ నందు కూడా చూడవచ్చును. అట్టి సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్ధతిలో ఏజిఎం యొక్క నోటీస్ క్రింద అనగా ఎలక్ట్రానిక్ ద్వారా ఓటింగ్ లేదా ఏజిఎం వద్ద ఓటింగ్ ద్వారా కూడా వారి ఓటు హక్కును వినియోగించుకొనవచ్చును.

కంపెనీ వారు ఇ-ఓటింగ్ పద్ధతిని నిష్పక్షపాతముగా మరియు పారదర్శకముగా జరుపుటకు స్క్రూటినైజర్‌గా కుమారి సుమన్ బిజార్నియా ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ (ప్రాక్టీస్ యొక్క సర్టిఫికేట్ నం. 19013)ను నియమించడమైనది.

ఎలక్ట్రానిక్ ద్వారా ఓటింగ్‌కు సంబంధించి ఏదైన అభ్యంతరములు/ఫిర్యాదులు ఉన్నచో షేర్ హోల్డర్లు ఈ క్రింది చిరునామాలో సంప్రదించవచ్చును. మెసర్స్ కార్వి ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ (తాన్లా సొల్యూషన్స్ లిమిటెడ్ యూనిట్), ప్లాట్ నం. 31 & 32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, హైదరాబాద్ - 500032, తెలంగాణ రాష్ట్రం, ఇండియా, ఫోన్: 040-6716 1585, ఫ్యాక్స్: 040-2300 1153, ఇ-మెయిల్: evoting@karvy.com లేదా కంపెనీ యొక్క ఇ-మెయిల్: investorhelp@tanla.com లేదా కంప్లైన్స్ ఆఫీసర్ అయిన కంపెనీ యొక్క కంపెనీ కార్యదర్శిని సంప్రదించవచ్చు.

ఏజియం మరియు డివిడెండు చెల్లింపు కొరకు కంపెనీ చట్టం యొక్క చట్టం 2013లోని సెక్షన్ 91 క్రింద పరిశీలిస్తూ సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 42 & 47 క్రింద వర్తించు రూల్స్ ప్రకారం సభ్యుల రిజిస్టర్ మరియు కంపెనీ యొక్క షేర్ ట్రాన్స్‌ఫర్ పుస్తకములు 24 సెప్టెంబర్ 2019 మంగళవారం నుండి 30 సెప్టెంబర్ 2019 సోమవారం వరకు 23వ ఏజియం మరియు డివిడెంట్ చెల్లింపుల ప్రయోజనార్థం మూసివేయబడును.

బోర్డు డైరెక్టర్ల ఆదేశానుసారం
సం/-
శేషానురాధ చావ
కంపెనీ సెక్రటరీ & ఎ.పి.-లీగల్ & సెక్రటేరియల్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 06 సెప్టెంబర్ 2019